# విఐటి కీలక అవగాహన ఒప్పందం




మనతెలంగాణ/హైదరాబాద్ : విఐటి, ఎపి స్కూల్ ఆఫ్ బిజినెస్(విఎస్‌బి), వి.ఐ.టి.ఎ.పి. విశ్వవిద్యాలయం ఆల్ఫా బెటా ఇన్ఫర్మేషన్, యుఎస్ఎ, టాప్‌స్టైల్ రీసెర్చ్ ల్యాబ్‌లతో అవగాహన ఒప్పందం(ఎంఒయు) కుదుర్చుకుంది. విఐటి, ఎపి విశ్వవిద్యాలయంలోని స్కూల్ ఆఫ్ బిజినెస్‌లో వర్చువల్ విధానంలో ఈ ఎంఒయు కుదుర్చుకున్నారు. అనంతరం వర్సిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ ఎస్.వి. కోటా రెడ్డి మాట్లాడుతూ, అమెరికాకు చెందిన ఆల్ఫాబెటా అనేక బ్యాంకులు, ఫైనాన్షియల్ సర్వీస్ సంస్థలకు ఉత్పత్తులు,సేవలను అందిస్తుందని అన్నారు. ఫిన్టెక్ ద్వారా ఇంతకు ముందెన్నడూ చూడని విధంగా బిజినెస్ మోడల్స్, ఫైనాన్షియల్ మోడళ్లను మార్పు చెందుతాయని చెప్పారు. అందువల్ల, ప్రపంచవ్యాప్తంగా అర్హత కలిగిన నిపుణుల కోసం భారీ డిమాండ్ ఉన్న ప్రాంతంగా ఇది అభివృద్ధి చెందుతోందని పేర్కొన్నారు. విఐటి, ఎపి విశ్వవిద్యాలయం ఫిన్‌టెక్‌లో స్పెషలైజేషన్‌తో బిబిఎ ప్రోగ్రాం ద్వారా ఈ డిమాండ్‌ను పరిష్కరిస్తుందని తెలిపారు. విద్యార్థులు ఆల్ఫాబెటా ప్లాట్‌ఫామ్‌ను ఉపయోగించి నూతన టెక్నాలజీ ఉపయోగించుకొని నిజ జీవిత నైపుణ్యాలను మెరుగుపరుచుకునే విధంగా శిక్షణ అందించనున్నట్లు చెప్పారు. 'ఫిన్‌టెక్ ప్రాక్టీస్ 1, 2' అనే రెండు కోర్సులు పూర్తి చేసిన తర్వాత వారికి సర్టిఫికేట్ లభిస్తుందని, కోర్సు ముగిసేనాటికి, విద్యార్థులు సమకాలీన సమస్యలపై పరిశోధన చేయగలరని అన్నారు. విఐటి, ఎపి స్కూల్ ఆఫ్ బిజినెస్ డీన్ డాక్టర్ జయవేలు మాట్లాడుతూ, విఐటి, ఎపి స్కూల్ ఆఫ్ బిజినెస్ (విఎస్‌బి) బిజినెస్ అనలిటిక్స్, డిజిటల్ మార్కెటింగ్, ఫిన్‌టెక్ ప్రత్యేకతలతో కోర్సులను అందిస్తోందని తెలిపారు. అంతర్జాతీయ విశ్వవిద్యాలయాలతో కూడా అవగాహనా ఒప్పందాలను కలిగి ఉన్నామని పేర్కొన్నారు. ఆల్ఫాబెటా ఇన్ఫర్మేషన్, యు.ఎస్.ఎ సహ వ్యవస్థాపకుడు, చీఫ్ టెక్నికల్ ఆఫీసర్ శివ విశ్వేశ్వరన్ మాట్లాడుతూ, ఆల్ఫాబెటా ప్లాట్‌ఫాం ఫిన్‌టెక్ రంగంలో వృద్ధి వ్యయం లేదా కార్మిక మధ్యవర్తిత్వం ద్వారానే కాకుండా, కృత్రిమ మేధస్సు, బ్లాక్‌చెయిన్, ౫ జి, బిగ్ డేటా అనలిటిక్స్ వంటి కొత్త సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి ఆవిష్కరణల చేయటానికి కూడా ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ఆల్ఫాబెటా ఇన్ఫర్మేషన్ యు.ఎస్.ఎ మేనజింగ్ డైరెక్టర్, చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ సత్యనారాయణన్ పళనియప్పన్ మాట్లాడుతూ, ఫిన్‌టెక్ భారతదేశానికి పెద్ద ఆర్థిక వృద్ధి అందించే ఇంజిన్‌గా నిలుస్తుందని ప్రపంచవ్యాప్తంగా ౮౦ శాతం కంటే ఎక్కువ కంపెనీలు రాబోయే ౩ నుండి ౫ సంవత్సరాలలో ఫిన్‌టెక్‌లో పెట్టుబడులను పెంచాలని యోచిస్తున్నాయని, చెన్నై, వైజాగ్‌లోని హబ్‌లతో, ఇప్పటికే ఫిన్ టెక్ రంగంలో ఆవిష్కరణలకు బహుమతులు ఇస్తున్నారని తెలిపారు. ఈ అవగాహనా ఒప్పంద వేడుకలో విఐటి, ఎపి విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ డాటర్ సి.ఎల్.వి శివకుమార్, అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.